## క్లుప్తంగా

### కిడ్నీ బాధితులకు అండగా ప్రభుత్వం

**వజ్రపుకొత్తూరు:** కిడ్నీ బాధితులకు వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం అండగా నిలుస్తోందని వైఎస్సార్‌సీపీ నాయకుడు హనుమంతు వెంకటరావు దొర అన్నారు. మండలంలోని బెండి పంచాయతీ మహదేవిపురంలో కిడ్నీ వ్యాధితో బాధపడుతూ డయాలసిస్‌ చేసుకుంటున్న గుగ్గిలపు గున్నయ్యకు వైస్‌ ఎంపీపీ తమ్మినేని శ్రావణితో కలిసి రూ.10 వేలు పింఛన్‌ సోమవారం అందించారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ మండల ప్రధాన కార్యదర్శి తమ్మినేని శాంతారావు, ఉప సర్పంచ్‌ టి.సుశీల, డి.పాపాయ్య పాల్గొన్నారు.

### పక్కాగా పుస్తక నిర్వహణ

**ఇచ్ఛాపురం రూరల్:** స్వయం సహాయక సంఘాలకు సంబంధించి వీవోఏలు పక్కాగా పుస్తక నిర్వహణ చేపట్టాలని ఏపీఎం సనపల ప్రసాదరావు సూచించారు. స్థానిక మండల మహిళా సమాఖ్య భవనంలో వీవోఏలతో సమావేశాన్ని సోమవారం నిర్వహించారు.

### కిడ్నీవ్యాధితో వ్యక్తి మృతి

**వజ్రపుకొత్తూరు రూరల్:** మండలంలోని పెద్ద బొడ్డపాడు గ్రామానికి చెందిన పంది కుసుమయ్య(62) గత కొంతకాలంగా కిడ్నీ వ్యాధితో బాధపడుతూ, పలాస డయాలసిస్‌ కేంద్రంలో డయాలసిస్‌ పొందుతూ సోమవారం మృతి చెందారు. కాగా మృతుడు వ్యవసాయ పనులు చేసుకుంటూ జీవనోపాధి పొందుతున్నారు. మృతునికి భార్య భారతి, ఇద్దరు కుమారులు, ఇద్దరు కుమార్తెలు ఉన్నారు.

### మద్యం బాటిళ్లు పట్టివేత

**టెక్కలి రూరల్:** అక్రమంగా మద్యం బాటిళ్లను తరలిస్తున్న వ్యక్తిని టెక్కలి పోలీసులు సోమవారం అరెస్ట్‌ చేశారు. ఎస్‌ఐ రామకృష్ణ తెలిపిన వివరాల మేరకు.. మండలంలోని బూరగాం గ్రామానికి చెందిన గేదెల శేఖర్‌ అనే వ్యక్తి అక్రమంగా మద్యం తరలిస్తున్నాడనే సమాచారం మేరకు స్థానిక జాతీయ రహదారిపై వాహన తనిఖీలు చేపట్టారు. దీనిలో భాగంగా అక్రమ మద్యం తరలిస్తున్న శేఖర్‌ను అదుపులో తీసుకుని అతని వద్ద నుంచి 25 మద్యం సీసాలు స్వాధీనం చేసుకుని, కేసు నమోదు చేసినట్లు వెల్లడించారు.

### పచ్చతోరణంతో పర్యావరణానికి మేలు

**టెక్కలి:** జగనన్న పచ్చతోరణంతో పర్యావరణానికి మేలు జరుగుతుందని టెక్కలి డివిజన్‌ పంచాయతీ అధికారి ఐ.వి.రమణ తెలిపారు. జగనన్న పచ్చతోరణం కార్యక్రమంలో భాగంగా సోమవారం అయోధ్యపురం గ్రామంలో మొక్కలు నాటారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ నాయకులు బగాది హరి, బి.డిల్లేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

### ఎంఈవో–1గా అప్పలరాజు

**కోటబొమ్మాళి:** ఎంఈవో–1గా సంపతిరావు అప్పలరాజు బాధ్యతలు స్వీకరించారు. ఈయన అనకాపల్లి జిల్లా సబ్బవరం జెడ్పీ హెచ్‌ స్కూల్‌లో హెచ్‌ఎంగా పనిచేస్తూ ఎంఈవో–1గా పదోన్నతి పొందారు. ఎంపీడీవో కె.ఫణీంద్రకుమార్‌ బాధ్యతలు అప్పగించారు.

### వైద్య సేవలు ప్రశంసనీయం

**కవిటి:** గ్రామీణ ప్రాంతాల్లో వైద్య శిబిరాలు నిర్వహించి సేవలందించడం ప్రశంసనీయమని ఎమ్మెల్సీ నర్తు రామారావు అన్నారు. స్థానిక ప్రభుత్వ సామాజిక ఆస్పత్రి ఆవరణలో శ్రీకాకుళంకు చెందిన ఒక ప్రైవేట్‌ ఆస్పత్రి స్పెషలిస్ట్‌ వైద్యులతో స్థానిక ఉషోదయ యూత్‌ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం సోమవారం నిర్వహించారు. దీనిలో భాగంగా వివిధ వైద్య పరీక్షలు నిర్వహించి, ఉచితంగా మందులు పంపిణీ చేశారు. కార్యక్రమంలో సర్పంచ్‌ పూడి లక్ష్మణరావు, మండల కో–ఆప్షన్‌ సభ్యుడు పాండవ చంద్రశేఖర్‌, ఎంపీటీసీ పి.నీలాచలం, పినింటి జయరావు, బి.రమణ, బి.నాగు తదితరులు పాల్గొన్నారు.

### పరామర్శ

**కంచిలి:** మండలంలోని బూరగాం గ్రామానికి చెందిన విశ్రాంత ప్రొఫెసర్‌ కొర్రాయి దీర్గారావు(63) ఇటీవల అనారోగ్యంతో మృతి చెందారు. దీంతో ఆయన కుటుంబాన్ని ఎంపీపీ పైల దేవదాస్‌రెడ్డి సోమవారం పరామర్శించారు. ఆయనతో పాటు మండల వైఎస్సార్‌సీపీ అధ్యక్షుడు వజ్జ మృత్యుంజయరావు, పీఏసీఎస్‌ అధ్యక్షుడు గుమ్మడి రామదాసు, మండల జేసీఎస్‌ ఇన్‌చార్జి కొణపల సురేష్‌, మద్దు వెంకటరావు, మద్దు వెంకటేశ్వరులు, మద్దిల భీమారావు తదితరులు ఉన్నారు.

### గురుశిష్యుల బంధం పవిత్రమైనది



ఉపాధ్యాయులు నీలాచలం ఆశీస్సులు తీసుకుంటున్న శిష్యులు

**కవిటి:** ఎన్ని తరాలు మారినా విద్యా వ్యవస్థలో గురుశిష్యుల మధ్య బంధం పవిత్రమైనదని ఏపీఎస్‌ కృష్ణా కాలేజీ రిటైర్డ్‌ అసోసియేట్‌ ప్రొఫెసర్‌ బొర్ర రామకృష్ణ అన్నారు. సోమవారం వ్యాస పౌర్ణమి సందర్భంగా తమకు ఉన్నత పాఠశాల స్థాయిలో తెలుగు పాఠాలు బోధించి, జీవిత విలువలు బోధించిన తమ పూర్వపు ఉపాధ్యాయులు పూడి నీలాచలంను ఆయన స్వగ్రామం ప్రగడపుట్టుగలో కలుసుకొని ఆశీర్వాదం తీసుకున్నారు. ఆయనతో పాటు బొర్ర రామకృష్ణ, మాజీ జెడ్పీటీసీ పొందల కృష్ణారావు ఉన్నారు.



కంచిలి: మకరాంపురంలో సాయినాథుడిని దర్శించుకుంటున్న భక్తులు



నందిగాం: షిర్డీసాయి మందిరంలో విశేష పూజలు చేస్తున్న దృశ్యం



వజ్రపుకొత్తూరు రూరల్: మెట్టూరులో పూజలు చేస్తున్న భక్తులు



టెక్కలి: కచేరీవీధిలో సాయిబాబాకు హారతులిస్తున్న కేంద్ర మాజీమంత్రి కిల్లి కృపారాణి తదితరులు

# సాయి స్మరణలో...!

- భక్తిశ్రద్ధలతో గురు పౌర్ణమి పూజలు



ఇచ్ఛాపురం రూరల్: ఈదుపురంలో పూజలందుకుంటున్న సాయినాథుడు

గురుపౌర్ణమి పురస్కరించుకుని షిర్డీసాయి ఆలయాల్లో సోమవారం ప్రత్యేక పూజలు చేపట్టారు. సాయిబాబాకు జల, పుష్పాభిషేకాలు నిర్వహించారు. పలు గ్రామాల్లో అన్నదాన కార్యక్రమాలు ఏర్పాటు చేశారు. సత్సంగ కార్యక్రమాలు నిర్వహించారు. సాయంత్రం ఊరేగింపు చేపట్టారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని తీర్థప్రసాదాలు స్వీకరించారు. – సాక్షి నెట్‌వర్క్‌



ఇచ్ఛాపురం: పుష్పగిరిపై పూజలందుకుంటున్న షిర్డీ సాయినాథుడు



మందస: సాయిబాబా ఊరేగింపులో పాల్గొన్న మంత్రి డాక్టర్‌ సీదిరి అప్పలరాజు



కాశీబుగ్గ: నెమలికొండ దత్తాశ్రమంలో అన్నదానం



సోంపేట: గురు పౌర్ణమి వేడుకల్లో ఎంపీపీ డాక్టర్‌ నిమ్మన దాస్‌ తదితరులు



కాశీబుగ్గ: రామకృష్ణ మఠంలో సేవకులను సత్కరిస్తున్న భక్తులు



టెక్కలి: శంభానవీధిలో బాబాకు క్షీరాభిషేకం చేస్తున్న భక్తులు

## జగనన్న సురక్ష... ప్రతి ఒక్కరికీ భరోసా

- జోరుగా జగనన్న సురక్ష క్యాంపులు

జగనన్న సురక్షతో ప్రతి ఒక్కరికీ భరోసా వస్తోందని వక్తలు పేర్కొన్నారు. ఇచ్ఛాపురం, పలాస, టెక్కలి నియోజకవర్గాల్లో జగనన్న సురక్ష క్యాంపులు జోరుగా సాగుతున్నాయి. దీనిలో భాగంగా సాంకేతిక సమస్యలతో పథకాలు అందనివారి సమస్యలను తక్షణమే పరిష్కరిస్తున్నారు. కావాల్సిన ధ్రువపత్రాలను వెంటనే జారీ చేస్తున్నారు. దీంతో ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

- సాక్షి నెట్‌వర్క్‌



కంచిలి: పెద్ద శ్రీరాంపురంలో ధ్రువపత్రాలు అందజేస్తున్న ఎమ్మెల్సీ నర్తు రామారావు తదితరులు



కోటబొమ్మాళి: కొత్తపల్లిలో ధ్రువపత్రాలు అందజేస్తున్న దువ్వాడ వాణి తదితరులు



మందస: సాబకోటలో మహిళకు ధ్రువపత్రాలు అందజేస్తున్న దృశ్యం



నందిగాం: శివరాంపురంలో ధ్రువపత్రాలు అందజేస్తున్న పేరాడ తిలక్‌



పలాస: టెక్కలిపట్నంలో ధ్రువపత్రాలు అందిస్తున్న ఎంపీపీ ప్రవీణ



ఇచ్ఛాపురం రూరల్: కొళిగాంలో లబ్ధిదారులకు ధ్రువపత్రాలు అందజేస్తున్న డీపీవో రవికుమార్‌ తదితరులు

## ప్రతి కుటుంబానికీ మేలు జరగాలి



మాట్లాడుతున్న దువ్వాడ వాణి

- వైఎస్సార్‌సీపీ టెక్కలి నియోజకవర్గ సమన్వయకర్త దువ్వాడ వాణి

**కోటబొమ్మాళి:** ప్రతి కుటుంబానికీ మేలు జరిగేలా అధికారులు అభివృద్ధి ప్రణాళికలు రూపొందించాలని టెక్కలి నియోజకవర్గ వైఎస్సార్‌సీపీ సమన్వయకర్త దువ్వాడ వాణి సూచించారు. మండలంలోని కొత్తపేట సచివాలయం పరిధిలో మంగళవారం నుంచి నిర్వహించనున్న గడప గడపకూ మన ప్రభుత్వం కార్యక్రమంపై స్థానిక రెడ్డి కల్యాణ మండపంలో ముందస్తు సమీక్ష సమావేశాన్ని సోమవారం నిర్వహించారు. అధికారులు పూర్తి స్థాయి సమాచారంతో కార్యక్రమానికి హాజరవ్వాలని కోరారు. కార్యక్రమంలో పీఏసీఎస్‌ అధ్యక్షుడు బాడాన మురళీ, వైస్‌ ఎంపీపీలు బోయిన నాగేశ్వరరావు, దుక్క రోజా, మాజీ ఎంపీపీ సంపతిరావు రాఘవరావు, జేసీఎస్‌ కన్వీనర్‌ గెడ్డవలస నాగభూషణరావు, మండల కో–ఆప్షన్‌ సభ్యుడు రంజాన్‌రాజుబాయ్‌, సర్పంచ్‌లు రాంపాత్రుని సావిత్రి, నూక సత్యరాజ్‌, గురువెల్లి కేశవరావు, తర్ర కామినాయుడు, బలగ సూర్యారావు, బొనేల ఎల్లయ్య, బొడ్డు వెంకటరమణ, బమ్మిడి గణపతి, ఎస్వీ రమణ, బమ్మిడి శ్రీనివాసరావు, ఎ.సురేష్‌, ఎంపీటీసీలు బగాది దివాకర్‌, పూజారి సత్యం, చుక్క లోకనాథం తదితరులు పాల్గొన్నారు.

## సబ్‌ కలెక్టర్‌ స్పందనకు 15 వినతులు



వినతులు స్వీకరిస్తున్న పరిపాలనాధికారి రాజమోహన్‌

**టెక్కలి:** స్థానిక సబ్‌ కలెక్టర్‌ కార్యాలయంలో పరిపాలనాధికారి బి.రాజమోహన్‌ సోమవారం నిర్వహించిన స్పందన కార్యక్రమానికి 15 వినతులు వచ్చాయి. తన కుమారుడు ఉపాధ్యాయునిగా పని చేస్తూ మృతి చెందడంతో తన కోడలికి ప్రభుత్వ ఉద్యోగం వచ్చిందని, ఆమె నుంచి జీవనభృతి ఇప్పించాలని టెక్కలి మండలం చిరుతునాపల్లి గ్రామానికి చెందిన జన్ని ఆరుద్రమ్మ విన్నవించారు. మూలపేట పోర్టు రోడ్డు నిర్మాణంలో భాగంగా తన ఇంటి స్థలానికి ఎటువంటి ఇబ్బందులు లేకుండా చూడాలని అయోధ్యపురం గ్రామానికి చెందిన మూల మల్లయ్య విన్నవించారు. ఇలా పలు వినతులను అధికారులు పరిశీలించి, పరిష్కారానికి చర్యలు తీసుకున్నారు.

### శాకాంబరీ దేవిగా దుర్గాదేవి

**సోంపేట:** పట్టణంలో కొలువైన దుర్గాదేవి అమ్మవారు భక్తులకు శాకాంబరీ దేవిగా భక్తులకు సోమవారం దర్శనమిచ్చింది. పరిసర గ్రామాల భక్తులు అమ్మవారిని దర్శిచి ప్రత్యేక పూజలు నిర్వహించారు.

**వర్షాలు కురవాలని**

**ఇచ్ఛాపురం రూరల్:** సకాలంలో వర్షాలు కురవాలని, పాడి పంటలు సమృద్ధిగా పండాలని కోరుతూ మండలంలోని బూర్జపాడు గ్రామానికి చెందిన ప్రజలు శ్రీరామలింగేశ్వరుని శివలింగానికి సోమవారం జలాభిషేకం చేశారు. గ్రామ నాయుడు దున్న ఆనందరావు ఆధ్వర్యంలో భక్తులు కలశాలతో గంగా జలాన్ని తెచ్చి శివలింగానికి అభిషేకం చేశారు.

### వలంటీర్ల ఇంటర్వ్యూలు పూర్తి

**కాశీబుగ్గ:** పలాస–కాశీబుగ్గ మున్సిపాలిటీ పరిధిలో తొమ్మిది వలంటీర్‌ పోస్టుల నియామానికి సోమవారం ఇంటర్వ్యూలు నిర్వహించారు. మున్సిపల్‌ కమిషనర్‌ టి.నాగేంద్రకుమార్‌ నిర్వహణ బాధ్యతలు చేపట్టి, చినబడం–2, సూదికొండ–1, గాంధీనగర్‌–1, పురుషోత్తపురం–1, బత్తులవీధి–3, పురుషోత్తపురం2లో –1 వలంటీర్‌ పోస్టులకు ఇంటర్వ్యూలు పూర్తి చేశారు. ఎంపికైనవారి వివరాలు త్వరలో వెల్లడిస్తామని తెలియజేశారు.

### తాగునీటి సమస్యలు తలెత్తకుండా చర్యలు

**కాశీబుగ్గ:** గిరిజన గ్రామాల్లో తాగునీటి సమస్యలు తలెత్తకుండా కుళాయిలతో తాగునీటిని సరఫరా చేస్తామని పలాస–కాశీబుగ్గ మున్సిపల్‌ చైర్మన్‌ బళ్ల గిరిబాబు తెలియజేశారు. మున్సిపాలిటీ 3వ వార్డు పెంటిభద్ర గిరిజన గ్రామంలో రూ.4.90 లక్షలతో తాగునీటి సరఫరాకు పైపులైన్‌, రూ.2 లక్షలతో పద్మనాభపురం కోనేరు రక్షణ గోడ నిర్మాణాలకు సోమవారం భూమిపూజ చేశారు. కార్యక్రమంలో కౌన్సిలర్‌ సవర సోమేశ్వరావు, సీహెచ్‌సీ చైర్మన్‌ డబ్బీరు భవానీశంకర్‌, కమిషనర్‌ రాజగోపాలరావు, మాజీ కౌన్సిలర్‌ బాలమ్మ పాల్గొన్నారు.

### 108 అంబులెన్స్‌లో ప్రసవం

**వజ్రపుకొత్తూరు రూరల్:** మండలంలోని నువ్వలరేవు గ్రామానికి చెందిన చామంతి సంతు సోమవారం పురిటి నొప్పులతో బాధపడుతుండడంతో కుటుంబ సభ్యులు 108 వాహనానికి సమాచారం అందించారు. 108 వాహనం ద్వారా ఆస్పత్రికి తరలిస్తుండగా మార్గమధ్యలో పండంటి ఆడబిడ్డకు జన్మనించింది. బిడ్డ మెడకు బొడ్డుతాడు అల్లుకొని ఉండడంతో సిబ్బంది పి.సత్యం, కె.శ్రీనివాసరావు జాగ్రత్తగా తొలిగించి క్షేమంగా పలాస ప్రభుత్వ అస్పత్రికి తరలించారు.

## నిబంధనలు తప్పనిసరి



కాశీబుగ్గ: తనిఖీలు నిర్వహిస్తున్న ఇన్‌స్పెక్టర్‌ శ్రీనివాసరావు



టెక్కలి: ఆటోను తనిఖీ చేస్తున్న ఎంవీఐ సంజీవరావు

**టెక్కలి:** పాఠశాలలు, కళాశాలలకు చెందిన విద్యార్థులను తరలించే వాహనాలు పక్కాగా నిబంధనలు పాటించాలని టెక్కలి మోటార్‌ వెహికల్‌ ఇన్‌స్పెక్టర్‌ సంజీవరావు స్పష్టం చేశారు. టెక్కలి పాత జాతీయ రహదారిలో సోమవారం పలు విద్యాసంస్థలకు చెందిన బస్సులు, విద్యార్థులను తరలిస్తున్న ఆటోలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. తనిఖీల్లో భాగంగా వాహనానికి సంబంధించిన ఫిట్‌నెస్‌ సర్టిఫికెట్‌తో పాటు ఇతర పత్రాలను పరిశీలించారు. అలాగే వాహనాల్లో భద్రత ప్రమాణాలను తనిఖీ చేయడంతో పాటు డ్రైవర్ల లైసెన్సులను తనికీ చేశారు. ఎటువంటి పత్రాలు లేకుండా వాహనాలు నడిపితే అటువంటి వాహనాలపై కఠినతరమైన చర్యలు తీసుకుంటామన్నారు.

**కాశీబుగ్గ:** డివిజన్‌ పరిధిలోని ప్రైవేట్‌ విద్యా సంస్థలకు చెందిన బస్సులకు ఖచ్చితంగా ఫిట్‌నెస్‌ సర్టిఫికెట్‌ ఉండాలని పలాస మోటారు వెహికల్‌ ఇన్‌స్పెక్టర్‌ వై.శ్రీనివాసరావు స్పష్టం చేశారు. ఈ మేరకు పలాస–కాశీబుగ్గ మున్సిపాలిటీలో తిరుగుతున్న ప్రైవేటు పాఠశాలల బస్సులను ఆకస్మికంగా తనికీ చేశారు. నిబంధనలు అతిక్రమిస్తే యాజమాన్యాలపై కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు.

**ఇచ్ఛాపురం:** పాఠశాలల బస్సులకు ఫిట్‌నెస్‌ పరీక్షలు తప్పక చేసుకోవాలని ఎంవీఐ టి.దుర్గాప్రసాద్‌ రెడ్డి సూచించారు. ఈ మేరకు పాఠశాలల బస్సులను అకస్మికంగా తనిఖీలు చేసి, సంబంధిత రికార్డులను పరిశీలించారు. పరిమితికి మించి విద్యార్థులను తీసుకెళ్లవద్దని డ్రైవర్లకు స్పష్టం చేశారు.



ఇచ్ఛాపురం: పాఠశాల బస్‌ తనిఖీ చేస్తున్న ఎంవీఐ దుర్గాప్రసాద్‌రెడ్డి

## విద్యాభివృద్ధికి ప్రభుత్వం పెద్దపీట

రాష్ట్రంలో విద్యాభివృద్ధికి ప్రభుత్వం పెద్దపీట వేస్తోందని వక్తలు పేర్కొన్నారు. పలు గ్రామాల్లో జగనన్న అమ్మఒడి ఉత్సవాలను సోమవారం ఘనంగా నిర్వహించారు. దీనిలో భాగంగా సీఎం వైఎస్‌ జగన్‌మోహన్‌రెడ్డి చిత్రపటానికి క్షీరాభిషేకాలు నిర్వహించారు. తల్లిదండ్రులు తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలలకు పంపించాలని కోరారు.

– సాక్షి నెట్‌వర్క్‌



కంచిలి: పద్మతుల పాఠశాలలో మాట్లాడుతున్న ఎంపీపీ దేవదాస్‌రెడ్డి



కవిటి: మాణిక్యపురంలో సీఎం వైఎస్‌ జగన్‌మోహన్‌రెడ్డి చిత్రపటానికి క్షీరాభిషేకం చేస్తున్న ఎమ్మెల్సీ నర్తు రామారావు తదితరులు



నందిగాం: దేవళభద్రలో సీఎం చిత్రపటానికి క్షీరాభిషేకం చేస్తున్న దృశ్యం